శ్రీ దుర్గా చంద్రకళా స్తుతిః


- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ దుర్గా చంద్రకళా స్తుతిః - భావార్థముతో -

01. వేధోహరీశ్వరస్తుత్యాం విహర్త్రీం వింధ్యభూధరే।
హరప్రాణేశ్వరీం వందే హంత్రీం విబుధవిద్విషామ్॥

త్రిమూర్తులచే స్తుతించబడి, వింధ్య పర్వతములలో క్రీడిస్తూ, దేవతలకు శత్రువులైన అసురులను సంహరించే జగదీశ్వరికి నమస్కరిస్తున్నాను.

\- - - === - - -

02. అభ్యర్థనేన సరసీరుహ సంభవస్య
త్యక్త్వోదితా భగవదక్షిపి ధానలీలామ్।
విశ్వేశ్వరీ విపదపా(గమనే)కరణే పురస్తాత్
మాతా మమాస్తు మధుకైటభయోర్నిహంత్రీ॥

బ్రహ్మ దేవుని అభ్యర్థనపై, విష్ణువు నేత్రములలో యోగమాయగా కొలువుండే క్రీడను ఆపి, బయటకు వచ్చి మధుకైటభ రాక్షసులను సంహరించిన జగదీశ్వరిని నా ముందు నిలచి, ఆపదల నుండి నన్ను రక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

\- - - === - - -

03. ప్రాక్ నిర్జరేషు నిహతైర్ నిజశక్తిలేశైః
ఏకీభవద్భిరుదితాఖిలలోకగుప్త్యై।
సమ్పన్నశస్త్రనికరా చ తదాయుధస్త్యైః
మాతా మమాస్తు మహిషాన్తకరీ పురస్తాత్॥

అనేక శక్తులను, ఆయుధములను దేవతలచే ప్రసాదింపబడి, మహిషాసురుని మర్దించి, సమస్త లోకములను కాపాడిన జగదీశ్వరి, నా కోరిక మేరకు నా ముందు నిలచి నన్ను అనుగ్రహించుగాక.

\- - - === - - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

04. ప్రాలేయశైలతనయా తనుకాన్తిసమ్పత్-
కోశోదితా కువలయచ్ఛవిచారుదేహా।
నారాయణీ నమదభీప్సితకల్పవల్లీ
సుప్రీతిమావహతు శుమ్భనిశుమ్భహన్త్రీ॥

ఉజ్జ్వలమైన, మెరుపువంటి కాంతిపుంజము నుండి ఉద్భవించిన జగన్మాత, పర్వత రాజ పుత్రికగా, నీలి పద్మపు కాంతి కలిగినదై, శుంభ నిశుంభాసురులను సంహరించిన తల్లి, కల్ప తరువు వలె మాకు ఎంతో ఆనందమును ప్రసాదించుగాక.

- - - === - - -

05. విశ్వేశ్వరీతి మహిషాన్తకరీతి యస్యాః
నారాయణీత్యపి చ నామభిరఙ్కితాని।
సూక్తాని పఙ్కజభువా చ సురర్షిభిశ్చ
దృష్టాని పావకముఖైశ్చ శివాం భజే తామ్॥

బ్రహ్మాది దేవతలచే, ఋషులచే ప్రార్థింపబడిన, వేద సూక్తములలో జగదీశ్వరి, మహిషాసురమర్దిని, నారాయణి ఇత్యాది నామములచే స్తుతించబడిన జగన్మాతను నేను కూడా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

06. ఉత్పత్తిదైత్యహనన స్తవనాత్మకాని
సంరక్షకాణ్యఖిలభూత హితాయ యస్యాః।
సూక్తాన్యశేషనిగమాన్తవిదః పఠన్తి
తాం విశ్వమాతరం అజస్రమభిష్టవీమి॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

ఈ చరాచర సమస్త జగత్తుకు మాతృమూర్తియై, అసురులను సంహరించుటకు ఆమె ఉద్భవించిన విధానమును గూర్చి, అనేకమంది ఋషుల చేత వైదికముగా స్తుతించబడుతూ, అన్ని ఆపదలను తొలగించు, శుభంకరియైన దేవిని స్తుతిస్తున్నాను.

– – – === – – –

07. యే వైప్రచిత్త పునసు(రు)త్థిత శుమ్భముఖ్యైః
దుర్భిక్షఘోర సమయేన చ కారితాసు।
ఆవిష్కృతాస్త్రి జగదార్తిషు రూపభేదాః
తైరమ్బికా సమభిరక్షతు మాం విపద్భ్యః॥

కరువు కాటకములలో శాకంభరి వంటి వివిధ రూపములతో ఆవిర్భవించి, విప్రచిత్తులు, శుంభుడు మొదలైన రాక్షసులనుండి సమస్త జగత్తును రక్షించిన అంబికాదేవి నన్ను అన్ని ఆపదల నుండి రక్షించుగాక.

– – – === – – –

08. సూక్తం యదీయ మరవిన్దభవాది దృష్టం
ఆవర్త్య దేవ్యనుపదం సురథః సమాధిః।
ద్వావప్యవాపతు రభీష్టమనన్యలభ్యం
తామాదిదేవతరుణీం ప్రణమామి (మూర్ధ్నా)దేవీమ్॥

దుర్గా సప్తశతిలో, బ్రహ్మాది దేవతలచే స్తుతింపబడి, రాక్షస సంహరణ కొరకు అనేక రూపములలో ఆవిర్భవించి, ఇతరులెవరు సాధించలేని విధముగా వారి కోరికలను తీర్చిన జగన్మాతను, సురథ మహారాజు చేత, సమాధి నాముడైన వ్యాపారి చేత కీర్తింపబడిన విధముగా, నేను కూడా కీర్తించుచున్నాను.

– – – === – – –

09. మాహిష్మతీ తనుభవం చ రురుం చ హన్తుం
ఆవిష్కృతైర్ నిజరసాదవతారభేదైః।

Kiron Type Institute

అష్టాదశాహతనవాహత కోటిసంఖ్యైః
అమ్బా సదా సమభిరక్షతు మాం విపద్భ్యః॥

కోట్లాది స్త్రీరూపములలో ఉద్భవించి, మాహిష్మతి పుత్రుడైన మహిషుని, రురుడు అను రాక్షసుని సంహరించిన అంబికాదేవి, నన్ను అన్ని ఆపదల నుండి రక్షించుగాక.

– – – === – – –

10. ఏతచ్చరిత్రమఖిలం లిఖితం హి యస్యాః
సమ్పూజితం సదన ఏవ నివేశితం వా।
దుర్గం చ తారయతి దుస్తర మప్యశేషం
శ్రేయః ప్రయచ్ఛతి చ సర్వముమాం భజే తామ్॥

జగన్మాత చరిత్రను లిఖించిన, చదివినా, కనీసము మన ఇంట్లో ఉంచుకున్నా, మనను అన్ని బాధలనుండి తరింపచేసే, పార్వతీదేవి నామాలను నిత్యం స్మరిస్తాను.

– – – === – – –

11. యత్పూజనస్తుతి నమస్కృతిం భిర్భవన్తి
ప్రీతాః పితామహ రమేశహరాస్త్రయోఽపి।
తేషామపి స్వకగుణ్ణంర్దదతీ వపూంషి
తామీశ్వరస్య తరుణీం శరణం ప్రపద్యే॥

ఎవరి ఆరాధన, ప్రార్థన, స్తుతి, బ్రహ్మ విష్ణు రుద్రాదులకు ప్రీతిని కలిగిస్తుందో, ఎవరి ప్రార్థన మనకు మంచి నడవడికను ప్రసాదిస్తుందో, శివుని దేవేరియైన అటువంటి మాతను ఎల్లప్పుడూ ప్రార్థిస్తాను.

– – – === – – –

12. కాన్తారమధ్య దృఢలగ్న తయాఽవసన్నా
మగ్నాశ్చ వారిధి జలే రిపుభిశ్చ రుద్ధాః।

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

యస్యాః ప్రపద్య చరణౌ విపదస్తరన్తి
సా మే సదాఽస్తు హృది సర్వజగత్సవిత్రీ॥

కీకారణ్యములలో దారి తప్పిన వారికి, సముద్ర మధ్యములో మునిగి పోతున్న వారిని, జగన్మాత పాద పద్మములను స్మరిస్తే, వారిని రక్షించి కరుణించే తల్లినే మనసారా ప్రార్థిస్తున్నాను.

\- - - === - - -

13. బన్ధే వధే మహతి మృత్యుభయే ప్రసక్తే
విత్తక్షయే చ వివిధే య మహోపతాపే।
యత్పాదపూజనమిహ ప్రతికారమాహుః
సా మే సమస్తజననీ శరణం భవానీ॥

సమస్త లోకములకు తల్లి అయిన భవానీ దేవి, తనను స్మరించి ప్రార్థించిన వారి సమస్త భయములను తొలగించి, కారాగృహ, ఆస్థి క్షయము, మరణము, రాజ దండన, చోరుల బాధ, సర్పములు, క్రూర మృగముల నుండి విముక్తి కలిగించుగాక.

\- - - === - - -

14. బాణాసురప్రహితపన్నగ బన్ధమోక్షః
తద్బాహుదర్పదలనాదుషయా చ యోగః।
ప్రాద్యుమ్నినా ద్రుతమలభ్యత యత్ప్రసాదాత్
సా మే శివా సకలమప్యశుభం క్షిణోతు॥

బాణాసురుడు ప్రయోగించిన నాగాస్త్రము బారినుండి, ప్రద్యుమ్ముని యొక్క కుమారునికి ముక్తిని ప్రసాదించి, ఉషాదేవితో వివాహము జరిపించి, బాణాసురునికి గర్వభంగము చేసిన శివుని దేవేరిని మమ్ములను అన్ని చెడు దృష్టులనుండి రక్షించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

\- - - === - - -

Kiron Type Institute
Kiron Type Institute

15. పాపః పులస్త్యతనయః పునరుత్థితో మాం
అద్యాపి హర్తుమయమాగత ఇత్యుదీతమ్।
యత్సేవనేన భయమిన్దిరయాఽవధూతం
తామాదిదేవతరుణీం శరణం గతోఽస్మి॥

పులస్త్యుని తనయుడిగా జన్మించిన శిశుపాలునితో వివాహము చేయ సంకల్పింప బడిన రుక్మిణీ దేవి భయమును తొలగించిన హరుని దేవేరిని మనఃపూర్వకముగా ధ్యానిస్తున్నాను.

– – – === – – –

16. యద్ధ్యానజం సుఖమవాప్య మనన్తపుణ్యైః
సాక్షాత్తమచ్యుత పరిగ్రహమాశ్వ వాపుః।
గోపాంగనాః కిల యదర్చన పుణ్యమాత్రా
సా మే సదా భగవతీ భవతు ప్రసన్నా॥

ఏ దేవిని కేవలము కొద్ది కాలము స్మరించిన మాత్రముననే, గోపికలు శ్రీకృష్ణుని సాన్నిధ్యమును పొంది సంతోషించారో, ఏ దేవతలను నిరంతర ధ్యానములో జ్ఞాన నేత్రములో దర్శించ గలమో అటువంటి జగన్మాతను తన కరుణను నాపై ప్రసరించ వలసినదిగా పార్థిస్తున్నాను.

– – – === – – –

17. రాత్రిం ప్రపద్య ఇతి మన్త్రవిదః ప్రపన్నాన్
ఉద్బోధ్య మృత్యువధి మన్యఫలైః ప్రలోభ్య।
బుద్ధ్వా చ త్వీముఖతాం ప్రతనం నయన్తీం
ఆకాశమాదిజననీం జగతాం భజే తామ్॥

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

అనిత్యమైన ప్రాపంచిక విషయముల కంటే, శాశ్వతమైన ముక్తి కొరకు ప్రార్థించిన వారికి, రాత్రిం ప్రపద్యే అను ఈ శ్లోకమును నిరతము పఠించి శరణు కోరేవారికి, వారు కోరిన కోరికలు తీర్చే పూర్వజ అయిన దేవిని నిరంతరం స్మరిస్తున్నాను.

– – – === – – –

18. దేశకాలేషు దుష్టేషు దుర్గాచన్ద్రకళాస్తుతిః।
సన్ధ్యయోరనుసన్ధేయా సర్వాపద్వినివృత్తయే॥

దేశ కాల పరిస్థితుల దృష్ట్యా కాలము కలుషితమై ఉండే ప్రభాత, సాయం సంధ్యలలో " దుర్గా చంద్రకళా " అనే నామమును స్తుతిస్తే, అన్ని ఆపదల నుండి రక్షణ లభిస్తుంది.

– – – === – – –

– – ఇతి శ్రీమదప్పయ్య దీక్షిత విరచిత " దుర్గా చంద్రకళా స్తుతిః " సంపూర్ణమ్ – –


Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)

Kiron Type Institute